రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి

చేదం తిరుపతి(ఫైల్)

కాసిపేట, నవంబర్ 2 : మండలంలోని దేవాపూర్ లారీ యార్డ్ వద్ద శని వారం ఉదయం జరి గిన రోడ్డు ప్రమా దంలో చేదం తిరు పతి(26) మృతి చెందినట్లు దేవాపూర్ ఎస్ఐ ఆంజనేయులు తెలిపారు. దేవాపూ ర్‌కు చెందిన బైక్ మెకానిక్ తిరుపతి దేవాపూ ర్‌లోని లారీ యార్డ్ వద్ద చింతగూడ గ్రామం నుంచి తన మోటార్ సైకిల్‌పై వస్తుండగా ఆగి ఉన్న లారీని ప్రమాదవశాత్తు వెనుక నుంచి ఢీకొట్టాడు. దీంతో తిరుపతికి తలకు తీవ్రగాయమై అక్కడికక్కడే మృతి చెందాడు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వెల్లడించారు.

వృద్ధురాలి ఆత్మహత్య

కాగజ్‌నగర్, నవంబర్ 2: కాగజ్‌నగర్ మం డలంలోని దుర్గానగర్ గ్రామ పంచాయతీ పరిధిలోని విలేజ్‌నంబర్-10లో జమునా మండల్ (83) వృద్ధురాలు శనివారం రాత్రి ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్ఐ రామన్‌కు మార్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం కొద్ది రోజులుగా ఆరోగ్య సమస్యతో బాధపడుతున్నది. మనస్తాపంతో చీరతో సమీపంలోని చెట్టుకు ఊరేసుకొని ఆత్మ హత్య చేసుకున్నట్లు తెలిపారు. కొడుకు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

వాహనాల తనిఖీ

శ్రీరాంపూర్, నవంబర్ 2: శ్రీరాంపూర్ ఏరి యాలోని ఓపెన్‌కాస్ట్ పరిసర ప్రాంతాల్లో రవాణా శాఖ అధికారులు భారీ, మధ్య తరహా వాహనాలను తనిఖీ చేశారు. 30 వాహనాలను తనిఖీ చేయగా, అందులో ట్యాక్స్ కట్టకుండా, ఫిట్‌నెస్ లేకుండా, ఓవ ర్‌లోడ్, తదితర కారణాలు ఉన్న 6 వాహ నాలను సీజ్ చేశారు. రూ.3లక్షల జరిమానా విధించినట్లు అధికారులు తెలిపారు.

భీమారం, నవంబర్ 2 : భీమారంలో మంచిర్యాల- చెన్నూర్ జాతీయ రహదారిపై ఎస్ఐ కే. శ్వేత నాకా బంది నిర్వహించి వా హనాలను తనిఖీ చేశారు.

కోడి పందేలు ఆడుతున్న 11 మంది అరెస్ట్

కోటపల్లి, నవంబర్ 2 : కోటపల్లి మండలం లోని సూపాక గ్రామం సమీపంలోని ప్రాణ హిత నది సమీపంలో కోడి పందేలు ఆడు తున్న 11 మందిని అరెస్ట్ చేసినట్లు కోటపల్లి ఎస్ఐ రాజేందర్ తెలిపారు. విశ్వసనీయ సమాచారం మేరకు తనిఖీలు చేసి కోడి పందేలు ఆడుతున్న 11 మందిని అదుపు లోకి తీసుకొని రూ.16,810 నగదుతో పాటు మూడు కోడి పుంజులను స్వాధీనం చేసుకున్నట్లు వివరించారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED
WANTED
jobs Apply Now!
★Supervisors, Sales Exicutives, Team Leaders, Dealers for a Car & Bike Polish Company. Free Room & Cooking facility. Ph: 8019399008.
NT-339365-All

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
మంచిర్యాల: 91827 77676, ఆసిఫాబాద్: 91827 77679
భద్రత: 91827 77671, 91827 77677

జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీలు ప్రారంభం

చెన్నూర్, నవంబర్ 2: స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో చెన్నూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో శనివారం జిల్లా స్థాయి బాలుర స్కూల్ గేమ్స్ అథ్లెటిక్స్‌ను నిర్వహించారు. ఈ పోటీలను మండల విద్యాధికారి కొమ్మెర రాధాకృష్ణమూర్తి ప్రారంభించారు. జిల్లాలోని 250 మంది విద్యార్థులు ఈ అథ్లెటిక్స్‌లో పాల్గొన్నారు. వీరికి అండర్-14, 17 విభాగాల్లో 100, 200, 400, 800, 1,500, 3,000 మీటర్ల పరుగు పందెం, జావలిన్ త్రో, షాట్‌పుట్, డిస్కస్ త్రో, హైజంప్, లాంగ్ జంప్ పోటీలను నిర్వహించారు. విజేతలుగా నిలిచిన వారు ఉమ్మడి జిల్లా స్థాయిలో నిర్వహించే జోనల్ స్థాయి పోటీల్లో పాల్గొంటారు. ఈ కార్యక్ర మంలో ఎస్‌జీఎఫ్ జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి చెరుకు ఫణిరాజా, సీనియర్ పీఈటీ రామయ్య, ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఇన్‌చార్జి ప్రధానోపాధ్యా యుడు సత్తయ్య, మహాత్మా జ్యోతిబాపూలే గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ కేవీఎం ప్రకాశ్‌రావు, పలు పాఠశాలల పీఈటీలు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక

లక్షెట్టిపేట, నవంబర్ 2: మండలంలోని జెండా వెంకటాపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 7వ తరగతి నుంచి 8 మంది విద్యార్థులు రాష్ట్రస్థాయి బాస్కెట్‌బాల్ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రిన్సిపాల్ యశోదర శని వారం తెలిపారు. ఇటీవల మంచిర్యాల జిల్లా కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాల మైదానంలో అండర్ -14, అండర్ -17జోనల్ స్థాయి బాల బాలికల బాస్కెట్ బాల్ పోటీలను నిర్వహించగా అండర్-17విభాగంలో అఖిల్, దీక్షిత, శరణ్య అండర్ -14విభాగంలో విశాల్, అభిశ్రీ, వర్ణ, అను వర్షిక, హర్షిత ఎంపికయ్యారని, ఈ నెల 8 నుంచి 10 వరకు హైదరాబా ద్‌లో జరిగే 68వ ఎస్‌జీటీ రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారన్నారు. ఎంపి కైన క్రీడాకారులను ప్రిన్సిపాల్‌తో పాటు పీడీ శ్రీనివాస్, వైస్ ప్రిన్సిపాల్ పార్వతి శ్రీనివాస్, ఉపాధ్యాయులు, తోటి విద్యార్థులు అభినందించారు.

సేంద్రియ సాగుపై దృష్టి పెట్టాలి

హాజీపూర్, నవంబర్ 2 : జిల్లాలోని రైతుల సేంద్రియ వ్యవసాయంపై దృష్టి సారించాలని బెల్లంపల్లి కృషి విజ్ఞాన కేంద్రం కో-ఆర్డినేటర్ శివకృష్ణ అన్నారు. పాత మంచిర్యాలలోని గోనె శ్యామ్ సుందర్ రావ్ గోశాలలో రైతులకు సేంద్రియ వ్యవసాయంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్ర మంలో కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు తిరుపతి, నాగరాజు, ఎఫ్‌పీసీ డైరెక్టర్స్ పుస్కూరి శ్రీనివాస్ రావ్, బొడ్డు శంకర్, బొలిశెట్టి తిరుపతి, రైతులు శ్రీనివాస్, కిషన్, రాచకొండ చందన, బొడ్డు భూమయ్య, అర్జున్, జితేందర్‌రావ్, రైతులు పాల్గొన్నారు.

వైద్య సిబ్బంది సమయపాలన పాటించాలి

జైపూర్, నవంబర్ 2: వైద్యసిబ్బంది సమయపాలన పాటించాలని జిల్లా వైద్యాధికారి హరీశ్‌రాజ్ అన్నారు. శనివారం మండలకేంద్రంలోని పీహెచ్ సీని సందర్శించి రికార్డులు తనిఖీ చేశారు. స్టాఫ్ నర్సులు, ఫార్మసిస్టులు సమయపాలన పాటించాలని రోగులకు మెరుగైన వైద్యసేవలందించాలని తెలిపారు. వాసెక్టమి కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు చేసేందుకు ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మాస్‌మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్, వెంకటసాయి తదితరులు పాల్గొన్నారు.

వాలీబాల్ టోర్నమెంట్ ప్రారంభం

కోటపల్లి, నవంబర్ 2 : కోటపల్లి మండలంలోని ఎసన్వాయి గ్రామంలో దీపావళి పండుగను పురస్కరించుకొని గ్రామంలోని యువత, గ్రామ పెద్దలు ఆధ్వర్యంలో నిర్వహించిన ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా స్థాయి వాలీబాల్ టోర్నమెంట్‌ను శనివారం చెన్నూర్ రూరల్ సీఐ సుధాకర్, ఎస్ఐ రాజేందర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ బైస ప్రభాకర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మహేశ్ ప్రసాద్ తివారీ, హెచ్ఎం సుసర్ల ప్రకాశ్, పంచాయతీ కార్యదర్శి ఎండీ తాజొద్దీన్, వాలీబాల్ యూత్ అసోసియేషన్ పాల్గొన్నారు.

సర్వే పకడ్బందీగా చేపట్టాలి : మంచిర్యాల ఆర్డీవో

కోటపల్లి, నవంబర్ 2 : ఇండ్ల సంఖ్య గుర్తింపు రూపకల్పన సర్వేలో ఎలాంటి తప్పులు లేకుండా పకడ్బందీగా చేపట్టాలని మంచిర్యాల జిల్లా ఆర్డీవో శ్రీనివాస్ రావ్ సూచించారు. కోటపల్లి మండలకేంద్రంలో జరుగు తున్న ఇంటి యజమాని గుర్తింపు సర్వే కార్యక్రమాన్ని పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. కోటపల్లి ఎంపీడీవో కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ మహేంద్రనాథ్, ఇన్‌చార్జి ఎంపీడీవో ముల్కల్ల సత్యనారాయణ రెడ్డి, డిప్యూటీ తహసీల్దార్ నవీన్, పంచాయతీ కార్యదర్శి సత్యనారాయణ, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

తాండూర్, నవంబర్ 2 : మాదారం, అచ్చలాపూర్‌తో పాటు పలు పంచాయతీల్లో జరుగుతున్న సర్వేను మండల స్పెషల్ ఆఫీసర్ అంజయ్య, ఎంపీడీవో పీ శ్రీనివాస్ పరిశీలించి పలు సూచనలు చేశారు. ఎంపీవో అని ల్‌కుమార్, రవీందర్‌రెడ్డి, కార్యదర్శులు, తదితరులున్నారు.

బెల్లంపల్లి, నవంబర్ 2 : బెల్లంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 4, 10, 11, 14, 16, 19, 20 వార్డుల్లో నిర్వహించిన సర్వేను మున్సిపల్ చైర్‌పర్సన్ జక్కుల శ్వేత, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్‌రావు పరిశీలించారు.

8న యువజనోత్సవాలు

నస్పూర్, నవంబర్ 2 : జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశా లలో ఈ నెల 8న యువజనోత్సవాలు నిర్వహించనున్నట్లు జిల్లా యువ జన క్రీడా అధికారి కీర్తి రాజ్‌వీరు ప్రకటనలో తెలిపారు. 15 నుంచి 35 సంవత్సరాల వయస్సు గల బాల బాలికలు, యువతీ, యువకులు వివిధ విభాగాల్లో పాల్గొని జిల్లా ప్రథమ స్థానంలో వచ్చిన వారిని రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక చేస్తామని తెలిపారు. ఫోక్‌డాన్స్, గ్రూప్‌ఫోక్ సాంగ్, సోలో ఫోక్ డ్యాన్స్, సాంగ్, పోయెట్రి, స్టోరీ రైటింగ్, పెయింటింగ్ ఇతర అంశాల్లో పోటీలు నిర్వహించనున్నట్లు జిల్లాలోని యువత, కళాకారులు పెద్ద సంఖ్యలో హాజరు కావాలని కోరారు.

ఘనంగా సమాధుల పండుగ

మందమర్రి, నవంబర్2: సమాధుల పండుగను శనివారం మందమర్రి పట్టణంలోని సింగరేణి పాఠశాల మైదానం వెనుకల గల , క్రైస్తవ శ్మశాన వాటికలో ఘనంగా నిర్వహించారు. తమ కుటుంబ సభ్యులకు చెందిన పెద్దల సమాధులను పూలతో అలంకరించి, కొవ్వొత్తులను వెలిగించి మర ణించిన వారి ఆత్మలకు శాంతి చేకూరాలని ప్రార్థనలు నిర్వహించారు. పాస్టర్ రెవ. జెర్మీయా ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

సేవా సమితి ఆధ్వర్యంలో విజిలెన్స్ వారోత్సవాలు

జైపూర్, నవంబర్ 2: ఎన్టీపీసీ సింగరేణి సేవాసమితి వారి ఆధ్వర్యంలో శనివారం విజిలెన్స్ అవగాహన వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పర్సనల్ అధికారి ఠాకూర్‌మోహన్‌సింగ్ మాట్లాడుతూ అక్టో బర్ 31 సర్దార్ వల్లభాయ్‌పటేల్ జయంతిని పురస్కరించుకుని ప్రతి సంవ త్సరం వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం సేవాసమితి సభ్యులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో పర్సనల్ అధికారి తుకారాం, సేవాసమితి కోఆర్డినేటర్ అరుణ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా కుమ్రం భీం వర్ధంతి

తిర్యాణి,నవంబర్ 2:మండలంలోని మంగీ గ్రామంలో ఆయా ఆదివాసీ సంఘాల ఆధ్వర్యంలో శనివారం కుమ్రంభీం వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ముందుగా వారి సంస్కృతి, సంప్రదాయం ప్రకారం కుమ్రం భీం స్మారకార్థం జెండాను ఆవిష్కరించారు. ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం కుమ్రంభీం విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు హన్మాండ్ల జగదీశ్, జీసీసీ చైర్మన్ కోట్నాక తిరుపతి, మాజీ జడ్పీటీసీ ఆత్రం చంద్రశేఖర్, ఆదివాసీ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షుడు కోట్నాక ప్రవీణ్ కుమార్,ఆయా ఆదివాసీ సంఘాల నాయకులు గెడం సుభాష్, మడావి గుణవంతరావు, కుర్సెంగ బాదిరావు, రాయిడాం శంకర్, ఆయా గ్రామాల్లోని గిరిజనులు,తదితరులు పాల్గొన్నారు.

బదిలీ పై వెళ్తున్న అధికారికి సన్మానం

మందమర్రి, నవంబర్ 2: సింగరేణి మందమర్రి ఏరియా ఎస్టోటూ జీఎంగా పని చేసి భూపాలపెల్లి ఏరియాకు జీఎంగా బదిలీ పై వెళ్తున్న రాజేశ్వర్ రెడ్డికి ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఏరియా జీఎం దేవేందర్, అధికారులు శాలువాలతో సన్మానించి వీడ్కోలు పలికారు.

కొనుగోలు కేంద్రాలను త్వరగా ప్రారంభించాలి

వీడియోకాన్ఫరెన్స్‌లో మంచిర్యాల కలెక్టర్, అధికారులు

నస్పూర్/ఆసిఫాబాద్ అంబే ద్కర్ చౌక్, నవంబర్ 2 : అన్ని జిల్లాల్లో ధాన్యం కొను గోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలని అధికారు లను రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమకుమార్ రెడ్డి ఆదేశించారు. శనివారం హైదరాబాద్ నుంచి వీడియోకాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లా కలెక్టర్లు, అధికారులతో సమావేశం నిర్వహించారు. మంత్రి మాట్లాడుతూ కొను గోలు కేంద్రానికి తీసుకువచ్చే ధాన్యంలో తేమ, తప్ప, తాలు ఇతర అంశాల్లో పాటిం చాల్సిన జాగ్రత్తలను వ్యవసాయాధికారులు రైతులకు తెలియజేయాలన్నారు. మంచి ర్యాల కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ జిల్లాలో ఎంపిక చేసి గ్రామాల్లో వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను దాదాపు ప్రారంభి నట్లు తెలిపారు. కేంద్రాలల్లో అవసరమైన యంత్రాలు, పరికరాలు అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మోతీలాల్, అధికారులు పాల్గొన్నారు.

ఆసిఫాబాద్ కలెక్టరేట్ నుంచి..

ఆసిఫాబాద్‌లోని కలెక్టరేట్‌లో వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా అదనపు కలె క్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారీ, ఆర్డీవో లోకేశ్వర్ రావు తో కలిసి హాజరయ్యారు. అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 34 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసేందుకు కార్యచరణ రూపొందిస్తున్నామని అన్ని వసతులు కల్పిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌరసరఫరాలు, మార్కెటింగ్, వ్యవసాయ, సహకార శాఖల అధికారులు పాల్గొన్నారు.

వంద శాతం అక్షరాస్యత సాధించాలి

వంద శాతం అక్షరాస్యత దిశగా కృషి చేయా లని రాష్ట్ర పాఠశాల విద్యా సంచాలకులు నర్సింహారెడ్డి అన్నారు. శనివారం హైద్రా బాద్ నుంచి రాష్ట్ర వయోజన విద్యా సంచా లకులు ఉషారాణితో కలిసి వీడియోకాన్ఫ రెన్స్ ద్వారా అధికారులతో సమావేశం నిర్వ హించారు. అంగన్వాడీ టీచర్లు, ఉపాధ్యా యులు, సహాయకులు తమ పరిధిలోని నిర క్షరాస్యులను గుర్తించి వారి వివరాలు నమోదు చేయాలని తెలిపారు. ఈ కార్యక్ర మంలో అదనపు కలెక్టర్ మోతీలాల్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

అట్రాసిటీ చట్టంపై అవగాహన ఉండాలి

నస్పూర్, నవంబర్ 2 : ప్రజలు పౌర హక్కులు, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టంపై అవగాహన కలిగి ఉండాలని ఆ దిశగా సంబంధిత అధికారులు జిల్లా స్థాయి విజి లెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు చర్యలు తీసుకోవాలని మంచిర్యాల కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం కలెక్టరేట్‌లో డీసీపీ భాస్కర్, అదనపు కలెక్టర్ మోతీలాల్, ఆర్డీవోలు శ్రీనివాసరావు, హరికృష్ణ, ఏసీ పీలు ప్రకాశ్, రవికుమార్, వెంకటేశ్వర్లు, షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఉప సంచా కులు రవీందర్‌రెడ్డితో కలిసి ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీపై ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా అధికారులు కమిటీ సభ్యులతో సమీ క్షించారు. అట్రాసిటీ పెండింగ్ కేసులను త్వరగా పరిష్కరించాలని సూచించారు. డీసీపీ మాట్లాడుతూ కేసుల విచారణను వేగ వంతం చేస్తున్నామని తెలిపారు.

నిబంధన ప్రకారం ధాన్యం కొనాలి

నిబంధనల ప్రకారం వరిధాన్యం కొనుగోలు చేయాలని అధికారులను కలెక్టర్ దీపక్ కుమార్ ఆదేశించారు. కలెక్టరేట్‌లో అద నపు కలెక్టర్ మోతీలాల్, ఆర్డీవోలు శ్రీనివా సరావు, హరికృష్ణతో కలిసి అధికారులు, రైస్‌మిల్లర్లకు పలు సూచనలు చేశారు.

విద్యుత్ బిల్లుల వసూళ్లపై దృష్టి పెట్టండి

- ఎస్ఈ శ్రావణ్‌కుమార్

సమీక్షా సమావేశం నిర్వహిస్తున్న ఎస్ఈ శ్రావణ్‌కుమార్

మంచిర్యాలటౌన్, నవంబర్ 2: జిల్లా వ్యాప్తంగా బకాయి ఉన్న విద్యుత్ బిల్లుల వసూ ళ్లపై అధికారులు, సిబ్బంది ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా విద్యుత్ శాఖ ఎస్ఈ ఎన్ శ్రావణ్‌కుమార్ సూచిం చారు. శనివారం మంచిర్యా లలోని ఎస్ఈ కార్యాల యంలో జిల్లాలోని విద్యుత్ శాఖ ఇంజ నీర్లు, అధికారులతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఎస్ఈ మాట్లాడుతూ బిల్లుల బకా యిలకు సంబంధించిన లిస్టులను తయారు చేసుకుని ఏరోజుకారోజు బిల్లుల వసూళ్లు చేయాలని, సంబంధిత ఏడీఈలు, ఏఈలు బిల్లుల వసూళ్లపై ప్రత్యేక దృష్టిసారించాలని అన్నారు. పని చేయని మీటర్లు, బిల్లులు చెల్లించని విని యోగదారుల మీటర్ల విషయంలో తగిన చర్యలు తీసుకోవాలని అన్నారు. పెండిం గ్‌లో ఉన్న వర్క్‌ఆర్డర్‌లను పూర్తిచేయా లని, వ్యవసాయ కనెక్షన్‌లను వెంటనే ఇవ్వాలని, డిటిఆర్‌ల డిజిటలైజేషన్, ఓవ ర్‌లోడ్, విద్యుత్ అంతరాయాలకు సంబంధించిన విషయాల్లో ఎప్పటిక ప్పుడు అధికారులు, సిబ్బంది తగిన చర్యలు తీసుకోవాలని, అంతరాయం లేని విద్యుత్ సరఫరా చేసేందుకు ప్రతీ ఒక్కరు కృషిచేయాలని తెలిపారు. రానున్న వేసవికాలానికి అనుగుణంగా విద్యుత్ సరఫరా విషయంలో యాక్షన్ ప్లాన్ తయారుచేయాలని సూచించారు. ఈ సమీక్షా సమావేశంలో ఎస్ఏఓ రాజేశం, డీఈ ఖైజర్, ఏడీఈలు వేణుగో పాల్, మోహన్‌రెడ్డి, బాలకృష్ణ, జిల్లాలోని ఏఈలు పాల్గొన్నారు.

సర్వే ప్రక్రియ వేగవంతం చేయాలి

ఆసిఫాబాద్ టౌన్, నవంబర్ 2:సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కులగణన అంశాలపై ప్రభుత్వం చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే వేగవంతం చేయాలని రాష్ట్ర ఆర్థిక శాఖ ప్రత్యేక కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా అన్నారు. హైదరాబాద్ నుండి ఇతర ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫ రెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్, సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక కార్య దర్శి మాట్లాడుతూ ప్రతి ఇంటికీ వెళ్లి కుటుంబ సభ్యుల వ్యక్తిగత వివరాలు, కుటుంబ వివరాలు సేకరించాలని తెలిపారు. ఆసిఫాబాద్ కలెక్టరేట్ నుంచి అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి, ఆర్డీవో లోకేశ్వర్ రావు, సీఈవో కోటయ్య నాయక్‌తో కలిసి హాజరయ్యారు. ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా సర్వే ప్రక్రి యను నిర్వహించేందుకు అధికారులు సిబ్బం దికి శిక్షణ ఇచ్చినట్లు అదనపు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డీపీవో భిక్షపతి గౌడ్, అడిష నల్ డీఆర్డీవో రామకృష్ణ, మున్సిపల్ కమిషనర్లు, విద్యాశాఖ అధికారులు, తహసీల్దార్లు, ఎంపీడీ వోలు తదితరులు పాల్గొన్నారు.

అగ్రవర్ణ నాయకుల ఇండ్లకే నాళాలు..!

వెంచర్‌లో తీసిన నాళా

భీమారం, నవంబర్ 2 : భీమారంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన ఇద్దరి అగ్రవర్ణ నాయకుల ఇండ్లకే నాళాలు తీయడంతో అదే పార్టీకి చెందిన దళిత నాయకులు బానోత్ విజయ్ నాయక్, దుర్గం రాజు స్థానిక ఎంపీడీవో తో పాటు ఎంపీవోకు, ఆర్‌డబ్ల్యూఎస్ అధికారు లకు ఇటీవల ఫిర్యాదు చేశారు. అయినా పనులు కొనసాగిస్తుండడంతో కాంగ్రెస్ దళిత నాయకులు ఎమ్మెల్యే వివేక్ దృష్టికి తీసుకె ళ్లారు. ఎన్నో సంవత్సరాలుగా ఉన్న దళిత కాల నీలకు నాళాల నిర్మాణం చేపట్టలేదని, కానీ ఓ అగ్రవర్ణ కూలాలకు చెందిన ఇద్దరి కోసం అక్రమ వెంచర్లలో నాళాలు చేపడుతున్నారని వాపోయారు. పనులు అపకపోతే కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు. ఇతర పార్టీల నుంచి వచ్చిన వారికే ఎమ్మెల్యే వివేక్ పనులు ఇస్తున్నారని కొందరు కాంగ్రెస్ నాయ కులు ఆరోపిస్తున్నారు.

నిషేధాజ్ఞలు కొనసాగింపు

మంచిర్యాల అర్బన్, నవంబర్ 2: బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడంపై నిషేధాజ్ఞలు పొడిగిస్తున్నట్లు రామగుండం కమిషనర్ శ్రీని వాస్ శనివారం తెలిపారు. కొందరు బహిరంగ ప్రదేశాల్లో మద్యం తాగి ఆగడాలకు పాల్పడు తున్నారని వస్తున్న ఫిర్యాదుల నేపథ్యంలో చర్యలు తీసుకున్నట్లు పేర్కొన్నారు. డీజే, డ్రోన్ల వినియోగంపై నిషేధాజ్ఞలను పొడిగించి నట్లు తెలిపారు. మైక్ వినియోగానికి స్థానిక ఏసీపీ అనుమతిని పొందాలన్నారు. నిషేధా జ్ఞలు ఈ నెల 1 నుంచి వచ్చే నెల డిసెంబర్ 1 వరకు అమలులో ఉంటాయని పేర్కొన్నారు.

ఆక్రమణలను తొలగించాలి

- ఎమ్మెల్యే ప్రేంసాగర్‌రావు

ఆక్రమణలను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే పీఎస్సార్

మంచిర్యాలటౌన్, నవంబర్ 2: ఈనెల ఆరో తేదీలోగా ఆక్రమణలకు పాల్పడ్డ వ్యాపారస్తులంతా వారికి వారే తొలగిం చుకోవాలని మంచిర్యాల ఎమ్మెల్యే కే ప్రేంసాగర్‌రావు తెలిపారు. శనివారం ఉదయం మంచిర్యాలలోని మార్కెట్‌రో డ్‌ను మున్సిపల్ అధికారులు, మున్సిపల్ కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులతో కలిసి పరిశీలించారు. ఆక్రమణలను తొలగించ కపోతే మున్సిపల్ అధికారులు వచ్చి వెంటనే కూల్చివేస్తారని అన్నారు. ఆయన వెంట మున్సిపల్ కమిషనర్ మారుతీప్ర సాద్, టీపీవో సంపత్, టీపీఎస్ శ్యాంసుం దర్, తదితరులు ఉన్నారు.

ఎంసీహెచ్ సందర్శన

మంచిర్యాల అర్బన్, నవంబర్ 2: మంచి ర్యాల జిల్లా కేంద్రంలోని కాలేజ్‌రోడ్డులో గల మాతా శిశు ఆరోగ్య సంరక్షణ (ఎంసీ హెచ్) కేంద్రాన్ని ఎమ్మెల్యే ప్రేంసాగర్ రావు సందర్శించారు. వార్డులు తిరు గుతూ బాలింతలు, గర్భిణులతో మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. సమస్యలను వెంటనే పరిష్కరించాలని వైద్యులు, సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జీజీహెచ్ నిర్వహకులు డా.హరీశ్‌చంద్రా రెడ్డి, ఆర్ఎంవో శ్రీమ న్నారయణ, వైద్యులు, ఏసీపీ ఆర్.ప్రకాశ్, సీఐ, ఎస్ఐలు పాల్గొన్నారు.

'కుల గణన చేపట్టడం సంతోషకరం'

మంచిర్యాల అర్బన్, నవంబర్ 2: రాష్ట్ర ప్రభుత్వం కుల గణన చేపట్టడం సంతోషకరమని, అన్ని కులాలకు న్యాయం జరిగేలా ఇంటింటా సమగ్ర కుటుంబ సర్వే కార్యక్రమాన్ని నిర్వహించ నున్నట్లు పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీ కృష్ణ, మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేం సాగర్ రావు అన్నారు. శని వారం మంచిర్యాల జిల్లా కేంద్రంలోని ఓ ఫంక్షన్ హాలులో తెలంగాణ ప్రభుత్వం ఇంటింటా కుటుంబ సమగ్ర సర్వేపై సమీ క్షలో భాగంగా జిల్లా పీసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ జిల్లా కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. సర్వే ఆవశ్యకతపై చర్చించారు. ఈ కార్య క్రమంలో అన్ని కుల సంఘాల నాయ కులు, వివిధ పార్టీల నాయకులు. మహిళా నాయకురాళ్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బీసీ డిక్లరేషన్ అమలు చేయాలి

మంచిర్యాల ఏసీసీ, నవంబర్ 2: కామా రెడ్డిలో గతంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన బీసీ డిక్లరేషన్ ని అమలు చేయాలని పెద్దపల్లి ఎంపీ వంశీ కృష్ణకి బీసీ హక్కుల పోరాట సమితి నేతలు వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో పోరాట సమితి రాష్ట్ర అక్కల రమేశ్, గుమ్ముల శ్రీనివాస్, శాఖ పూరి భీంసేన్ తదితరులు పాల్గొన్నారు.

రిజర్వేషన్ అమలు చేయాలి

లక్షెట్టిపేట, నవంబర్ 2 : తెలంగాణ ప్రభుత్వం జనాభా ప్రాతిపదికన రిజర్వేష న్లను అమలు చేయాలని కోరుతూ అంబే ద్కర్ సంఘ సభ్యులు కోరారు. ఈ సంద ర్భంగా శనివారం జిల్లా కేంద్రంలోని పద్మ నాయక ఫంక్షన్ హాలులో ఏర్పాటు చేసిన సమగ్ర కుటుంబ సర్వే సమావేశానికి ముఖ్య అతిథ